విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 25, ఏప్రిల్ 2025

ఉగ్రవాదుల దాడి అమానుషం : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ఉరవకొండ: కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రి కులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడానికి, వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు .ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ఆయన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విద్యార్థిని షీజాకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన ఎం. బాబయ్య శర్మస్ బేగంల కుమార్తె అయిన ఎం.షీజా పదవ తరగతి పరీక్ష ఫలితాలు 600 మార్కులకుగాను 596 మార్కులను సాధించి జిల్లా టాపర్గా నిలిచినందుకు గాను గురువారం విద్యార్థిని స్వగృహంలో నూర్ భాషా మహమ్మద్ దూదేకుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎం. తయుబ్ మాట్లాడుతూ విద్యార్థిని షీజా భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించాలని మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గంగవరం శర్మ, టైలర్ శర్మాస్, కమిటీ నాయకులు సిద్దయ్య, దస్తగిరి, బాషా, బాబు, ఫక్రుద్దీన్, శంషుద్దీన్, వన్నూరు వలి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-యాడికి: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో యాడికి మండల కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి ఉత్తమ మార్కులు సాధించారు. 15మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 15మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు సుబియా సుల్తానా 582 /600 మార్కులు సాధించి స్కూల్ సూపర్‌గా నిలిచింది. జయలక్ష్మి 576, తేజ 548, మౌనిక 541, నందిని 537, చేతన 524, కృపా జ్యోతి 520, ఖాజా నవాజ్ 513, ఇందు 511,జాన్సీ లక్ష్మి 488, గరుడ శేఖర్ రెడ్డి 481, ప్రకాష్ రెడ్డి 463, నవ్య శ్రీ 457, హారిక 423, ఫర్హత్ 411 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన వారు 15పాస్ అయిన వారు 15 ఉత్తీర్ణత శాతం 100శాతం 500పైగామార్కులు సాధించినవారు 09 ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగా, ఇలాహి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : 2024-2025 విద్యా సంవత్సరంలో నిన్నటి దినవా వెళ్లడైన పది ఫలితల్లో అనంతపురం మండలం పాపంపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వి.తరణి 570మార్కులు సాధించిన మండల టాపర్ నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయి తినిపించి తమ ఆనందాన్ని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పట్టుదలతో మార్కులు సాధించి పాఠశాల పేరును, ఉపాధ్యాయుల పేరును కీర్తించే విధంగా కృషి చేసిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. తరణితో పాటు ఇతర విద్యార్థులు కూడా సాధించిన అదిలాఖనం 567, వి.మంజుల 562, అబిదా 553, కె.శ్రావణి 551, ఇందుమతి 545, వి.కార్తీక్ 537సాధించారని తెలిపారు.

జాతీయ స్కాలర్షిప్‌ను సాధించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,సైన్స్ కళాశాలలో ఏం.బి.ఏ, ఎంసీఏ రెండవ సంవత్సరం చదువుతున్న 19మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ప్రోత్సాహకానికి జాతీయ స్కాలర్‌షిప్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. రెండవ సంవత్సరం ఏం.బి.ఏ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష 50వేలు, ఎంసీఏ చదువుతున్న 13మందికి ఒక్కొక్కరికి రూ.3లక్షల, ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష 50వేలు, అందజేసినట్లు తెలిపారు. మొత్తం రూ.49లక్షల50వేలు అందజేసినట్లు ఆయన అన్నారు. స్కాలర్షిప్‌లు పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉపాధి కూలికి పాముకాటు.. తప్పిన ప్రాణాపాయం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోనేహాల్ గ్రామంలో జాతీయ గ్రామీణ పథకం కింద ఉపాధి పనులకు వెళ్లి ఓ మహిళ కూలికి పాము కాటు వేసి ప్రాణాపాయం తప్పిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన నాగవేణి అనే మహిళ కూలి ప్రభుత్వం పెట్టిన ఉపాధి పనులకు వెళ్ళింది కాలువ పనులు చేస్తుండగా పని ప్రదేశంలో విష పాము కాటు వేసింది. స్థానికులు వెంటనే కనేకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో విజయభాస్కర్, ఈఓపిఆర్డి దాస్ గ్రామానికి వెళ్లి బాధితురాలను పరామర్శించారు. ఉపాధి పనులు చేస్తుండగా సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు.

పదో తరగతిలో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-రాప్తాడు: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని సెయింట్ విన్సెంట్ డి పాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. హిదయతుల్లా 589, అమృత కావ్య 583, రేఖ 573, సంహిత 568, మార్కులు సాధించి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచారు 500 మార్కులకు పైగా 48 మంది విద్యార్థులు సాధించారు. హెచ్ఎం సిస్టర్ అమలామేరి, కరస్పాండెంట్ సిస్టర్ జెసింతా, సుపీరియర్ సిస్టర్ జ్ఞానమ్మ విద్యార్థులను అభినందించారు.

"విజన్ ట్యూషన్" విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-యాడికి: 2025 పదో తరగతి ఫలితాల్లో విజన్ ట్యూషన్ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అద్భుతమైన మార్కులు సాధించారు. ఇందులో ఏ.దేదీప్య 581 మార్కులు, ఏ.యాస్మిన్ 573 మార్కులు,ఎస్.విక్రమ్ రెడ్డి 570 మార్కులు, బి.తరిణి 566 మార్కులు, వి.సంపత్ కుమార్ 556 మార్కులు, బి.భాగ్యలక్ష్మి 550 మార్కులు, జి.సాయి దీపిక 547 మార్కులు, వి.మహమ్మద్ అర్బాజ్ 543 మార్కులు, సి.చంద్రకళ 541 మార్కులు, సి. వరలక్ష్మి 538 మార్కులు, ఆర్.లక్ష్మి ప్రసన్న 537 మార్కులు, కే.సుజీ 524 మార్కులు,ఆర్.లక్ష్మి ప్రసన్న 517 మార్కులు, సి.మోహన్ కృష్ణ 517మార్కులు సాధించారు. ప్రతి రోజు ఉదయం 6గంటలకే ట్యూషన్‌కి వచ్చి 8గంటలకు జడ్పీ హై స్కూల్ మరియు మోడల్ స్కూల్ కి వెళ్లి తిరిగి 5గంటలకు ట్యూషన్ కి వచ్చి రాత్రి 8గంటల వరకు కష్ట పడి చదివి ఈ మార్కులు సాధించామని, ఈ విజయానికి జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విజన్ ట్యూషన్స్ ఉపాధ్యాయ బృందం కారణం అని విద్యార్థులు తెలిపారు. సహకారం అందించిన తల్లి దండ్రులకు విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

త్వరలోనే ఇండియన్ ఆర్మీ తగిన సమాధానం ఇస్తుంది : చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : భారతదేశంలో ఉన్న మత సామ్రాసాన్ని చూసి ఓర్వలేకనే పాకిస్తాన్‌కి సంబంధించిన ఉగ్రవాదులు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో దాడులకు తెగబడ్డారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అనంతపురం రూరల్ మండలం సిపిఐ కార్యదర్శి రమేశ్ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మతో టవర్ క్లాక్ వద్ద ప్రదర్శన ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతూ...ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు ఇలా కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక టూరిస్టులను చంపి కాశ్మీర్ ప్రాంతంలో అలజడులు సృష్టించారని ధ్వజమెత్తారు. ఇది ఒక పిరికిపందచర్యగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ దాడి తర్వాత దేశ ఐక్యత మరింత బలపడిందని..త్వరలోనే ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులకు తగిన సమాధానం ఇస్తుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాశ్మీర్ లో నెలకొన్న భయానక పరిస్థితుల నుంచి బయటపడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి అన్ని పార్టీలు ఐక్యంగా నిలబడతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాకేట్ల రాము, ధనంజయ, దుర్గాప్రసాద్. అక్కులన్న. నరసింహులు. ఇమామ్. కుళ్లాయప్ప, వేణు, పాండు, సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ కార్యవర్గ సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: ఎస్‌టియు మొదటి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. నేడు ఉదయం 9.00 గంటలకు గుత్తిలో పద్మ వాణి పాఠశాల నందు రాష్ట్రోపాధ్యాయ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లాలోని ఎస్‌టియు నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ఎస్‌టియు జిల్లా శాఖ ఈ ప్రకటనలో తెలియచేయడం ఏమనగా మొదటి కార్యవర్గ సమావేశమునకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు, ఎదుర్కొంటున్న అనేక అంశాలుపై ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగము లోని పాఠశాలల మనుగడ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాలను, తదితర అంశాలను చర్చించి తగు కార్యచరణ ప్రణాళికను రూపొందించబడుతుందని తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల: అకాల వర్షాల వల్ల పంటలు వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విటి.రామాంజనేయులు, రైతు సంఘం పుట్లూరు మండల కార్యదర్శి సత్తార్,గోపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ,లు మాట్లాడుతూ గత నెల 22వ తేదీ సాయంత్రం పుట్లూరు మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు ఈదురు గాలులకు అరటి, దానిమ్మ, బొప్పాయి, మొక్కజొన్న, తదితర పంటలు రైతులకు కోత సమయంలో పంటలు నష్టపోవడం జరిగినదని, నష్టపోయిన పంటలను చూసి తట్టుకోలేక పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం రైతులను ఆదుకుంటామంటూ రైతులకు హామీలిస్తున్నారు కానీ ఇంతవరకు ఆదుకోలేదని, క్షేత్రస్థాయిలో మండల స్థాయి అధికారులు పంటనష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపినా కూడా ఇంతవరకు రైతులకు ఎలాంటి సహాయసహకారాలు అందలేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చిన్న కుళ్లాయప్ప, మండల ఉపాధ్యక్షుడు బి.చిన్న కృష్ణుడు యాదవ్, మండల కమిటీ నాయకులు బి ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తార్కపురంలో కుక్క స్వైరవిహారం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని తర్కాపురం గ్రామంలో గురువారం కుక్క స్వైరవిహారం చెసింది. దీంతో ఇద్దరు చిన్నారులు గాయాలు అయ్యి ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన హెచ్. హనుమంతు కుమార్తె శీరీష, వరుణ్ కుమార్తె పల్లవిలపై కుక్క స్వైరవిహారం చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో కుటుంబ సభ్యులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఐడి కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా సాధన స్కూల్ కరస్పాండెంట్ పి.కృష్ణయ్య, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి అనంతగిరి, రవికుమార్ ఆనంద్ బాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గుత్తి రైల్వే స్టేషన్ మేనేజర్ సురేష్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఐడి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గుత్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజల యొక్క భాగస్వామ్యంతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబాల గ్రామం పంచాయతీ సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది. గ్రామ ప్రజలందరూ గ్రామపంచాయతీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, మాజీ ఉప సర్పంచ్ బండారు పరంధామ, అంబేద్కర్ గురుకుల పాఠశాల వైస్ చైర్మన్ మండల చంద్రశేఖర్, స్టోర్ డీలర్ నరసింహులు, రాంబాబు, మూర్తి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వీఆర్వో సురేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, విలేజ్ సర్వేయర్ భాను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, వీఆర్ఏ గంగాధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పద్మావతి సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ పట్టణం సిపిఎం పార్టీ ఆఫీసు నందు మాజీ అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.పద్మావతి 11వ వర్ధంతి సందర్భంగా సిఐటియు ట్రేడ్ యూనియన్, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పద్మావతి 2006 నుండి సిపిఎం పార్టీ సభ్యులుగా, అంగన్వాడి యూనియన్ నాయకురాలుగా, ఐద్వా మహిళా సంఘం నాయకురాలుగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేశారు. గుంతకల్లు, గుత్తి, పెద్దవడుగూరు ప్రాంతాలలో పనిచేస్తున్న గుత్తి ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించారు అలాంటి నాయకురాలు లేని లోటు ఇప్పుడు కనిపిస్తుందని. ఆమె చేసిన తాగాలను పోరాటాలను స్మరించుకుంటూ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు డి శ్రీనివాసులు, సూరి, షాష, తిమ్మప్ప, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధిపై గ్రామసభ

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామంలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రామలక్ష్మమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కింద ప్రణాళిక బద్ధంగా కనిపించే ఆస్తులకు శంఖు స్థాపన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాల్ ఆఫ్ గవర్నెన్సీ లేదా పంచాయతీ అచీవ్ మెంట్స్ గ్యాలరీ ఏర్పాటు చేసి, నా పంచాయతీ, నా గర్వం పేరుతో గ్రామ స్థాయి ప్రచారాలు నిర్వహించే చర్యలు తీసుకోవాలని అన్నారు. దీంతో పాటు పంచాయత్ విరాసత్ సంబంధించి మ్యాపింగ్ చేసి, వంద సంవత్సరాలు పైన ఉన్న వారసత్వ నిర్మాణాలు, లేదా సాంస్కృతిక, సంప్రదాయాలను గుర్తించి గ్రామ సూచికల బోర్డులపై వాటిని ప్రదర్శించడం చేయాలన్నారు. అనంతరం సర్పంచ్ భర్త రామాంజనేయులు పంచాయతీ అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రమీల గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశం భవనంలో గురువారం పంచాయ తీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానికి ఎంపిడిఓ విజయభాస్కర్ అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు,ఈమపీఆర్డీ దాస్, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ జెఈఈ జగదీష్ హాజరయ్యారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యంగా నిర్మత అంబెద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతు గ్రామీణాభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామాన్ని ఆగ్రామ ప్రజలు స్వయంగా పరి పాలించుకునేందకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని తెలిపారు. ఉంతకల్లు గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిండర్లు గ్రామంలో పారిశుద్యం బాగు పరుస్తు వర్మీ కంపోస్టు తాయారీలో ముందంజులో ఉన్న నేపథ్యంలో గ్రీన్ అంబాసీండర్లుకు సన్మానం చేశారు.

మండల స్థాయి విద్యార్థికి సత్కారం : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ పదో తరగతిలో 575 మార్కులు సాధించి మండలంకు ప్రథమ స్థానంలో నిలిచిన విజ్ఞాకార్తీక అనే విద్యార్థికి ఎంపీడిఓ విజయభాస్కర్, తహసీల్దార్ మునివేలు, ఈఓపీఆర్డీ దాస్, పశువైద్యాధికారి వెంకటరెడ్డిలు శాలవ కప్పి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పోరెట్ పాఠశాలలకు దీటుగా ప్రథమ స్థానంలో రావడం హర్షనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హనుమంతప్ప,జూనియర్ అసిస్టెంట్ గౌరిశంకర్,పంచాయతీ కార్యదర్శి శివన్న, ఎంఆర్సీ మంజప్పలు పాల్గొన్నారు.

హిందువుల శాంతి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-కణేకల్లు: కాశ్మీర్లో అనంతనాగ్ జిల్లా పెహల్గంలో మన హిందూ పర్యాటకులు మీద చేసినవంటి ఉగ్రవాద చర్యను ఖండించారు. మరణించి నటువంటి భారతీయ హిందువులు తమ కుటుంబ సభ్యులు కోల్పోయి ఎంతో దీనమైన స్థితిని అనుభవించారు. ఇందుకు విరుద్ధంగా మొత్తం యావత్ హైందవ జాతి ఈ ఉగ్ర దాడిని ఖండిస్తూ మన కనేకల్ పట్టణం నందు గురువారం శ్రీ చిక్కనేశ్వర దేవాలయం సర్కిల్ నుండి యావత్ హిందువులు అందరూ ఐక్యమత్యంతో విశ్వహిందూ పరిషత్తు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. శివైక్యం అయినవారికి అశ్రునివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపారు. హిందువులు అందరూ ఐక్యమత్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందూ బంధువులందరూ క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు సర్పంచ్‌కి పట్టావా..?

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రజా సమస్యలు తీరుస్తానంటూ ప్రజల సేవ కోసమే ఉన్నానంటూ ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ ప్రజాసేవను మరిచి తమ సొంత వ్యాపారాల్లో బిజీ బిజీ అయ్యారు అనీ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుం టున్నారు. పంచాయతీ కార్యాలయం ద్వారా ఏవైనా సమా వేశాలు నిర్వహించినప్పుడు మాత్రమే సర్పంచ్ కనపడు తుంది. మిగిలిన సమయంలో తన వ్యాపారంలో తలమున కులై బిజీ బిజీగా ఉంటుంది. ఏసంతకాలు కావాల్సి వచ్చినా మేజర్ పంచాయతీ అధికారులు చేతుల గట్టుకొని సంతకం కోసం ఇంటి బయటే నిలబడి చూడాల్సి ఉంటుంది. సర్పంచ్ మేజర్ పంచాయతీని పట్టించుకోలేకపోవడం వలన పంచా యతీ కార్యాలయంలో సిబ్బంది పని విలువలు లేకుండా పోతున్నాయి. ఇలాంటి సర్పంచును ఎన్నుకున్నందుకు మాకు బాగా బుద్ధొచ్చింది బాబోయ్ అని ప్రజలు చెబుతున్నారు. ప్రజల విలువలు తెలియని ఇలాంటి వారిని ఎన్నుకున్నందుకు ప్రజలకు తగిన శాస్తి జరిగిందని ప్రజలు బహిరంగంగానే అనుకుంటున్నారు.

రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాప్తాడు: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్రపరికరాలు అందిస్తున్నామన్నారు. గురువారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో కల్టివేటర్-స్ప్రింగ్, రిజిడ్, ట్రింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు రూ.25లక్షల విలువైన పరికరాలు అందించా మన్నారు. ఇందులో రూ.13లక్షలు రైతులు చెల్లిస్తే. రూ.12 లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిం చామన్నారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏసమస్య ఉందని చెప్పినా సీఎం వెంటనే స్పందిస్తున్నారని, వ్యవసా యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతో పాటు పలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

చంద్రగిరిలో తీవ్ర విషాదం..

ఇద్దరు విద్యార్థులు, ఒక ఎద్దు మృతి

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్ మండలం చంద్రగిరిలో ఇద్దరు విద్యార్థులు గురువారం మధ్యాహ్నం ఎద్దులకు నీటిని తాపేందుకు వెళ్లి నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన లక్ష్మి, పోతరాజు దంపతుల కుమారుడు వంశీ (16), చిట్టెమ్మ కుళాయిస్వామి, దంపతుల కుమారుడు గోవిందరాజులు (16) మృత్యువాత పడ్డారు. వివరాల మేరకు 10వ తరగతి పరీక్షల్లో వంశీ అనే విద్యార్థి ఉత్తీర్ణత చెందగా, గోవిందరాజులు పదో తరగతి పరీక్షలో ఓ సబ్జెక్టు తప్పారని గ్రామస్తులు తెలిపారు. ఎద్దుల బండిలో వస్తూ ఉండగా నీటిని కుటుంబ సభ్యులకు తోడుగా పనులకు సాయం అందించాలని ఉద్దేశంతో తోటి స్నేహితులతో కలిసి నీళ్లు తాపీ స్నానం చేయించేందుకు కుంటలోకి దించగా ఎద్దులు కుంటలోకి లాక్కొని వెళ్లాయి. నీటి కుంట లోతుగా ఉండడంతో గమనించకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎద్దుల బండితో పాటు విద్యార్థులు నీటిలో మునిగి ఊపిరాడక శ్వాస వదిలారు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు నీటిలో మునిగి మృతి చెందగా, ఒకఎద్దు కూడా నీటి కుంటలో పడి ఊపిరాడక మృతి చెందింది. ఇద్దరికీ ఈత రాకపోవడంతో ప్రాణాలు కోల్పోయారు.దీంతో చంద్రగిరి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం తెలుసుకున్న బొమ్మనహాల్ ఎస్ఐ నబి రసూల్. ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కర్ణాటక పరిధిలో ఉన్న నేపథ్యంలో బళ్లారి రూరల్ పోలీసులకు సమాచారం అందిస్తామని చెప్పారు.

ఏపీ పాలిసెట్ హాల్ టికెట్లు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ఏపీ పాలిసెట్ 2025 (ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) హాల్ టికెట్లను గురువారం విడుదల చేశారు. ఈనెల 30న (బుధవారం) నిర్వహించబడుతుంది. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను పాలీసెట్ ఏపీ. ఎన్ఐసి. డాట్ ఇన్ వెబ్ సైట్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సి.జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుంటే సాంకేతిక సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు.

గ్రామ ప్రజల సహకారంతో పంచాయతీల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-శెట్టూరు : ప్రజల యొక్క భాగస్వామ్యంతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, తాహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది ప్రజలందరూ గ్రామాలు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామాల్లో చేపట్టాల్సిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమంపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో గ్రామ సభలో నిర్వహించి గ్రామంలో జరిగే అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర ప్రసాద్, ఏపీవో నీరజ, జూనియర్ అసిస్టెంట్ నరేంద్ర, టైపిస్ట్ మేర్సీ, టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో గాంధీ చౌక్ వద్ద గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు రైతులు, విద్యార్థులకు ఉచితం గా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సేవా సమితి మండల కన్వీనర్ ఎం.వి.రమణ మాట్లాడుతూ సత్య సాయిబాబా కమిటీ సభ్యులు 150 దేశాల్లో సేవా కార్యక్రమాలు చేశారని మన అనంతపురం జిల్లా ప్రాంత వాసి సత్య సాయి బాబా సేవలను మరువరాదని అందులోను గురువారం ఆరాధన మహోత్సవం నిర్వహించారు. నవంబర్ మాసంలో స్వామి వారి 100వ జయంతి సందర్భంగా ఎండాకాలంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్య సాయిబాబా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారు, సీనియర్ సిటిజెన్ సూర్యనారాయణరెడ్డి, సత్య సాయి సేవా సమితి సభ్యులు నారాయణ, రాజేంద్ర కుమార్, అనిత, శ్రీదేవి, భారతి దేవి, ఉష, వసుందమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అత్యధిక మార్కులు కైవసం.. విద్యార్థి పి.వన్నూర్ వలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పి వన్నూర్ వలి 526 మార్కులతో మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని హెడ్మాస్టర్ శైలజా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 80 మంది విద్యార్థులు గాను 24 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 30 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. తదుపరి ఎం. జ్ఞానేంద్ర 514 మార్కులు, పి.నవీన్ కుమార్ 504 మార్కులతో కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈసందర్భంగా ఉత్తీర్ణులైన వారందరికీ కూడా హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. మోడల్ స్కూల్లో ప్రతిభ చాటిన పదవ తరగతి విద్యార్థులు పట్టణంలోని మోడల్ స్కూల్లో (ఆదర్శ పాఠశాల) అత్యధిక మార్కులతో పదవ తరగతి విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ పద్మశ్రీ తెలిపారు. వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 98 మంది విద్యార్థులకు 76 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని, దీంతో 78 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. అత్యధిక మార్కులతో జి స్వాతి 586 మార్కులు, పి.రమ్యకుమారి 580 మార్కులు, జె. రాంచరణ్ 578 మార్కులు, ఓ. జాన్ మోషే కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం హెడ్మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

సాయి చూపించిన సేవ మార్గంలో నడుద్దాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చూపిన సేవ మార్గంలో మన మంతా నడుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిల్పుని చ్చారు. పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయిబాబా 14వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి, నాగనంద ,మనోహర్ శెట్టి ,నీమిష్ పాండే తదితరులు హాజరయ్యారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన మహా నారాయణ సేవలో భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, హిమ వాహిని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు. నారాయణ సేవా కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.అక్కడికి తరలివచ్చిన భక్తులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ , ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు.

శ్రీ భగవాన్ సత్య సాయిబాబా ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం హిల్ స్టేడియంలో 14వ ఆరాధన ఉత్సవాలను తిలకించేందుకు పోటెత్తిన దేశ విదేశీ భక్తులు హాజరయ్యారు. నారాయణ సేవలో భాగంగా అన్నదానం వస్త్ర దానం ట్రస్టీ ఆర్జె రత్నాకర్ ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రారంభించారు.పుట్టపర్తి సాయినామస్మరణ తో మార్మోగిపోతోంది. సత్య సాయిబాబా ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తజనం ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయింది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి దేశ విదేశీ భక్తులు పోటెత్తడంతో సందడి వాతావరణం నెలకొంది. దేశ విదేశాలకు చెందిన సత్యసాయి భక్తులు బాబా మహాసమాధిని దర్శించుకుని తన్మయత్వం చెందారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో నారాయణ సేవలో భాగంగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ అన్నదానం వస్త్ర దానం ప్రారంభించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా ట్రస్ట్ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఉగ్రవాద దాడి హేయమైన చర్య

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. గురువారం ఆయన సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని ఖండించారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఉందని అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్త చెరువులోనే ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఏపీఓ సూర్యానారాయణ, సూపర్నె ంట్ ఆంజనేయులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ గ్రామ సీమలో దేశానికి పట్టుకొమ్మలని వాటి యొక్క అభివృద్ధి ప్రధాన ధ్యేయం న్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలని గాంధీజీ కలలగన్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లు రాయితీపై రైతులకు అందించడం జరుగుతుందని గురువారం మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శక్తి మాన్ (36,42 బ్లేడు) రోటవేటర్, మడకలు 5,7,9 విత్తనగొర్రు,పాసే గుంటక, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ విడర్, పవర్ స్ప్రెయర్లు, బ్యాటరీ స్ప్రెయర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రెయర్లు మొదలగు పరికరాలు అందుబాటులో ఉన్నాయ న్నారు. కావాల్సిన రైతులు సమీపంలోని రైతు సేవ కేంద్రంలో ఈ నెల 30 తేదీ లోపు సంప్రదించాలని తెలిపారు.

ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - అగళి : బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో అగళి, మడూడి బిసి హాస్టల్ విద్యార్థులు మంచి మార్కులతో ప్రతిభ కనపరచిన వారికి గురువారం హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష విద్యార్థులను ఘనంగా సన్మానించారు, మడూడి హాస్టల్ విద్యార్థులు కె.విశ్వనాథ్ 569, ప్రశాంత్ కుమార్548, జె.విశ్వనాథ్ 522, మురళీమోహన్ 521 మార్కులు అగళి హాస్టల్ నుంచి శ్రీనాథ్ 509 మార్కులు సాధించి హాస్టల్‌కు మంచి పేరు తీసుకొని రావడంతో ఆ విద్యార్థులకు వార్డెన్ సికిందర్ బాషా ఘనంగా సత్కరించారు. ఉన్నత చదువుల్లో మరింత పట్టుదల ఇదే ఉత్సహంతో ముందుకు వెళ్లాలని వార్డెన్ ఆకాక్షించారు.

మృతునికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండలం పరిధిలోని మైల సముద్రం గ్రామానికి చెందిన కీలారి జయరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతి చెందిన జయరాములు భౌతికకాయానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న జయరాములు కుటుంబాన్ని వారు ఓదార్చారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జయరాములు లేని లోటు ఆ కుటుంబానికి ,టీడీపీకి తీర్చలేనిదన్నారు. జయరాములు మృతితో ఆ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ముదిగుబ్బ : దొరిగల్లు గ్రామంలో నూతన శివాలయం నిర్మాణానికి మండల కేంద్రంలోని పాత ఊరుకు చెందిన దివంగత టిడిపి సీనియర్ నాయకుడు కోట్ల రమణ కుమారుడు కోట్ల మనోజ్ బాబి దొరిగిల్లు గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న శివాలయం నిర్మాణానికి గురువారం ఆర్థిక సాయం అందజేసారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణా ప్రారంభం

విశాలాంధ్రా - హిందూపురం : పట్టణంలోని మేళాపురం నందు ఉన్న మీసేవలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్‌లను దాదాపుగా 10శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 90 రోజులలో ఇచ్చే ఉచిత శిక్షణలో 75శాతం హాజరు ఉంటే ఉచిత కుట్టు మిషన్‌తోపాటు సర్టిఫికెట్‌ను ఎమ్మెల్యే అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. నాగమణి, నాగేంద్రమ్మ, రహమత్ బీ, సునీత, సతీష్ కుమార్, మల్లికార్జున గౌడ్, ఆయుబ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడి కార్యదర్శి వెంకట లక్ష్మీ, ఉభయ జిల్లాల ట్రైనింగ్ భాగస్వామి రవి నాయక్, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన హరీష్‌కు అభినందనలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 594 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి బుక్కపట్నం గ్రామానికి చెందిన హరీష్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప ఘనంగా సన్మానించారు. గురువారం కార్యాలయంలో బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించిన హరీష్, తల్లిదండ్రులను డిఇఓతో పాటు కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, పిల్లల విజయాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో తాను మార్కులు సాధించాలని, భవిష్యత్తులో మరింత పట్టుదలతో విజయాల సాధిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్,విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలివ్వండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలోని పెనుకొండ, తిమ్మాపురం, ఇస్లాపురం గ్రామాలకు చెందిన ఇళ్ళు లేని నిరుపేదలు సుమారు 150 మంది గత రెండు సంవత్సరాల నుండి అనేక నిరసనలు, పోరాటాలు, వ్యక్తిగత అర్జీలు, హై కోర్టు ఉత్తర్వులు ద్వారా తెలిపినప్పటికీ అధికారులలో చలనం లేదని లబ్ధిదారులతో కలిసి గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షతన నిరసన ధర్నా చేయడం జరిగింది. అప్పటికే క్యాంపులో ఉన్న తహసిల్దార్ విషయం తెలుసుకొని హుటాహుటిన కార్యాలయానికి చేరుకొని నిరసన కారులతో చర్చించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు తాహసిల్దార్‌కి సమర్పించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ తప్పకుండా నెల రోజుల్లో పట్టాలు ఇవ్వడానికి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తానని ఈ లోగా అర్హుల ప్రతిపాదన జాబితాను వారం రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తహసిల్దార్ హామీ మేరకు నిరసన కారులు ధర్నాను విరమించి వినతిపత్రాన్ని సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు తిప్పన్న, ఇండ్ల స్థలాల లబ్దిదారులు అంజనప్ప, నాగమ్మ, ముబిన్ తాజ్ , షర్ఫున్నీష, ముంతాజ్, లలిత, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూలీల సమస్యలు ప్రభుత్వానికి పట్టావా..?

విశాలాంధ్ర - కదిరి టౌన్ : జాతీయ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కదిరి రూరల్ మండలం ఎంపిడివో ఆఫీసు ఎదుట గురువారం ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ.12వేలు అందించాలని కోరారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులు అవనీతి పై జిల్లా కలెక్టర్ విచారణ చేయాలని పేర్కొన్నారు. కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు దొంగ మస్టర్లు వేస్తున్నారని వాటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పెండింగులో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021 నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్‌ను పునరుద్ధరణ చేయాలన్నారు. వంద రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో చేసిన పనుల దగ్గర ఫోటోలు తీసుకొని, కొత్తగా పనులు చేసినట్లు నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం వెబ్ సైట్లులో నమోదు చేయడం జరిగినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా మేము కొన్ని గ్రామాలలో మాసంఘం ద్వారా విచారించమన్నారు. బోగస్ మాస్టర్లు వేసినటువంటి వారి పైన చర్యలు తీసుకొని ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలు జరగకుండా ఉపాధి కూలీల పొట్ట కొట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఉపాధి కూలీలు పనులు చేసే చోట మౌళికవసతులైన మెడికల్ కిట్టు, మంచి నీళ్ళు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండయ్య, శ్రీనివాసులు, తిప్పన్నా, రమణ, రవి నాయక్, అనిత, విమల, జ్యోతి వాణి, నాగులు బాయ్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని వీవర్స్ కాలనీ గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 166 మంది పరీక్షలు రాయగా 109 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు.ఇందులో భారత్ యాదవ్ (583)నవాజ్ (577) జోష్ణప్రియ (551) మార్కులు సాధించారని తెలిపారు.అంతేకాకుండా 500 మార్కులకు పైగా 16మంది విద్యార్థులకు రావడం జరిగిందన్నారు.ప్రథమ శ్రేణిలో 79,ద్వితీయ శ్రేణిలో 23, తృతీయ శ్రేణిలో 7మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో మా పాఠశాల 66 శాతము సాధించడం జరిగిందన్నారు. ఉత్తీర్ణత చెందిన, ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయుడు నాగరాజుతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల అభినందనలు తెలిపారు.

విజయ దుందుభి మోగించిన జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నెహ్రూ నగర్‌లో గల జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో విజయ దుందుభి మ్రోగించడం జరిగిందని కరెస్పాండెంట్ సిస్టర్ రిన్సి, హెడ్మాస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు.వారు మాట్లాడుతూ 163 మందికి గాను 93 మంది విద్యార్థులు 500 మార్కులుపైగా సాధించడం జరిగిందన్నారు. సి.హర్షిని అనే విద్యార్థిని 592 మార్కులతో తన సత్తాను చాటిందని తెలిపారు. తదుపరి ప్రతిపజాటిన విద్యార్థులకు కరెస్పాండెంట్, హెడ్మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీకి అదనపు నిధులు మంజూరు

విశాలాంధ్ర-లేపాక్షి: గతంలో మంజూరై ఇళ్లను పూర్తి చేయలేక అర్ధాంతరంగా ఆగిపోయిన ఎస్సీ, ఎస్టీ, బిసీ లబ్దిదారులు ఇళ్ల పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఈ నిధులతో ఇల్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటనారాయణ పేర్కొన్నారు.గురువారం సాయంత్రం హౌసింగ్ కార్యాలయం లో అధికారులతో సమావేశం నిర్వహించారు. పీడి మాట్లాడుతూ ఎస్టీలకు రూ. 75 వేలు ఎస్సీ, బిసీలకు రూ.50 వేలు, అదనంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ. 1.80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనుకున్న స్థాయిలో ఇళ్లను పూర్తి చేసుకోలేక పోయారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచకుని ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ఇళ్లను జూన్ 12వ తేదిలోగా పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 830 ఇళ్ల మంజూరు చేయాలని. దరఖాస్తులు వచ్చాయని వాటిని కూడా పరిశీలి స్తామని తెలిపారు. డీఈఈ శ్రీనివాసులు, ఏఈ రాజేంద్రప్రసాద్. సిబ్బంది పాల్గొన్నారు.

పదిలో మెరిసిన విద్యా కుసుమాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మండల వ్యాప్తంగా 9ఉండగా అందులో 409 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు 268 మంది పాస్ కాగా మొత్తం మండల వ్యాప్తంగా 66శాతం ప్రభుత్వ పాఠశాలలో విజయం సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు బిబి అమీనా 585 మార్కులు సాధించారు, మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు 6ఉండగా గ్లోబల్ జెన్ పాఠశాల విద్యార్థునిలు 593 మార్కులతో ఇద్దరూ స్ఫూతి, తనుశ్రీ,ఇద్దరు సాధించారు బ్రిలియంట్ పాఠశాల నందు కే భవ్య శ్రీ 575 మార్కులు సాధించారు, శాంతినికేతన్ పాఠశాల నందు రేణుక శ్రీ 585 మార్కులు సాధించారు. సిద్ధార్థ పాఠశాల నందు 578 మార్కులతో షఫీ అంజుమ సాధించారు. మంచి మార్కులు సాధించినందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, సుధాకర్ విద్యార్థులను అభినందించారు.

పది పరీక్షల్లో సత్తా చాటిన

జీవీఈ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని జేవి ఈ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తనదైన శైలిలో సత్తా చాటడం జరిగిందని గురువారం హెడ్మాస్టర్ సుమన తెలిపారు. వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 154 మంది విద్యార్థినీలకుగాను 102 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని, 66 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. జి.వర్ష 569మార్కులతో పాఠశాలలో రావడం జరిగిందన్నారు. అనంతరం హెడ్మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాఠశాల కమిటీ ఉత్తీర్ణులైన వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

అత్యుత్తమ మార్కులతో

శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత కావడం జరిగిందని గురువారం హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 215 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 127 మంది ఉత్తీర్ణులు కావడంతో 59శాతం నమోదు కావడం జరిగిందన్నారు. 500 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు రావడం జరిగిందన్నారు. ఇందులో కె. గౌతం కృష్ణ 593 మార్కులలో ప్రథమ స్థానంలో రాగా, కె విష్ణువర్ధన్, ఎస్. కలీముల్లా అను ఇరువురు విద్యార్థులు 587 మార్కులతో ద్వితీయ స్థానంలో రాగా, జె నందు 584 మార్కులతో తృతీయ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది తల్లిదండ్రులు పాఠశాల కమిటీ ఉత్తీర్ణత చెందిన విద్యార్థులందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

పది, ఇంటర్ పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోట్ల మరి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలోను ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలోను అత్యుత్తమ ప్రతిభను విద్యార్థినిలు కనపరచడం జరిగిందని గురువారం ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాలలో 31మంది విద్యార్థులకు గాను 29మంది ఉత్తీర్ణత చెంది 95శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇందులో కె.తనుజా లక్ష్మి 899 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 38కు గాను 20మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందగా 53శాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇందులో కె.భార్గవి 385మార్కులతో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 37 మంది విద్యార్థినీలకు గాను 32 మంది ఉత్తీర్ణత చెందడం జరుగగా శాతం నమోదు కావడం జరిగిందన్నారు. బి.అభినయశ్రీ 564మార్కులతో అత్యధికంగా సాధించడం జరిగిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

పదో తరగతి పరీక్షల్లో విజయ దుందుభి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోతుకుంట రోడ్డు ప్రియదర్శిని విద్యా మందిర్ లో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయదుందుభి మోగించడం జరిగిందని గురువారం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 31 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత చెందడం జరిగిందని తెలిపారు. ఇందులో 500 మార్కులు పైగా 17 మందివిద్యార్థులు, 580 మార్కులు నలుగురు తేవడం జరిగిందన్నారు.. ఇందులో తరగు శ్రావణి 596 మార్కులతో అగ్రస్థానంలో ఉండడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రథమ శ్రేణిలో 60 శాతం లో 26 మంది, ద్వితీయ శ్రేణిలో 50 శాతం లో ముగ్గురు ప్రతిభ కనపరచడం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థులందరికీ ఉత్తీర్ణత సాధించడం పట్ల హెడ్మాస్టర్, డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌డీటీ సెట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - అగళి, రోళ్ల : పదో తరగతిలో 500 పైబడి మార్కులు సాధించిన రోళ్ల, అగళి మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నుంచి ఆర్‌డీటీ సెట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎటిఎల్ ఓబులేసు తెలిపారు. ఆర్డిటి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ఆర్‌డీటీ సంస్థ పదవ తరగతిలో 500 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్‌డీటీ సెట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా విద్యార్థిని విద్యార్థులు మాత్రమే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ ఆర్డిటి సెట్ పరీక్షలు క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థుల ఫ్యామిలీ సర్వే తర్వాత ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆరు సంవత్సరాల పాటు కార్పొరేట్ కాలేజీలో విద్య కొనసాగించేందుకు ఆర్‌డీటీ సంస్థ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాలలో చదువుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. రోళ్ల ఆర్‌డీటీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:00 నుంచి ఉచితంగా దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు ఆధార్ కార్డు,బియ్యం కార్డు, టెన్త్ క్లాస్ మార్క్స్ లిస్ట్, రెండు ఫోటోలతోపాటు తల్లిదండ్రుల్లో ఒకరిని వెంట తీసుకొని వచ్చి దరఖాస్తు పూర్తి చేసి ఇవ్వాలన్నారు. హిందూపురంలో మే నెల11న ఆర్‌డీటీ సెట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ అమరాపురం మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి 500మార్కులతో ఉత్తీరులైన బాలబాలికలకు ఆర్డిటి సంస్థ నిర్వహించే ఆర్డిటి సెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని ఏరియా టీమ్ లీడర్ మీనాక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటినుండి (బుధవారం) 30వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన ఎస్సీ ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు ఫారంతోపాటు రెండు పాస్ ఫోటోలు, పదో తరగతి ఉత్తీర్ణత చెందిన మార్క్స్ మెమో, ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ జిరాక్స్‌లను గుడిబండ ఆర్‌డిటి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఉగ్రవాదులది పిరికి పంద చర్య

విశాలాంధ్ర-రొళ్ల: జమ్మూ కాశ్మీర్ లోని ప్రహల్గంలో జరిగిన ఉగ్రవాదులు కాల్పుల్లో 25మంది పర్యాటకులు మరణించడం అత్యంత బాధాకరం అని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మీనాక్షి ముద్దరాజు గురువారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని వేడుకొన్నారు. ఈ విషయంలో యావత్ దేశం ప్రభుత్వానికి,సైన్యానికి మద్దతుగా నిలబడాలని కోరారు.

స్వయంపాలన ద్వారా గ్రామ స్వరాజ్యం

విశాలాంధ్ర - నంబులపూలకుంట : మండల పరిధిలోని 14పంచాయతీలలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయతీ సర్పంచ్ విష్ణు మూర్తి,ఉప సర్పంచ్ యోగీశ్వర,గ్రామ సెక్రటరీ హరీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంజనప్ప మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామ స్వరాజ్యంతోనే దేశ సౌభాగ్యం అని తెలిపారు. కార్యక్రమంలో ఈవో ఆర్డి మాధవరెడ్డి, సర్పంచ్ అంజినమ్మ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతి రాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వెల్లడించారు. ఏవో సూర్య నారాయణ,నవీన్ కుమార్‌తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు..!

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న ప్రైవేట్ కార్పొరేటర్ స్కూలు ఇంటింటా అడ్మిషన్స్ ప్రచారం కొనసాగిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని కాకుండా నియోజక వర్గంలో వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ నారాయణ, భావన. స్టోన్ వ్యాలీ, సెయింట్ థామస్, ఏవిఆర్ వాణి ఎస్ ఎల్ ఎన్, పీఎస్ఆర్. పివిఆర్. క్రీసెంట్ స్కూల్స్ యాజమాన్యాలు గత పది రోజుల నుండి కాకుండా నిన్నటి రోజునే పదవ తరగతి ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం వెలువడిం చడంతో విద్యార్థుల మార్కులు చూపిస్తూ తమ స్కూల్స్ గొప్పవి అంటూ తమ స్కూల్స్‌లో ఇలాంటి మార్కులు వస్తాయంటూ అన్ని పాఠశాలలు ప్రతి ఒక్కరు టీములుగా ఏర్పడి ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ స్కూల్స్ కరపత్రాన్ని అందజేసి ఇంట్లో ఉన్నటువంటి విద్యార్థుల వివరాలను సేకరించి ముందస్తుగానే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు గవర్నమెంట్ స్కూల్స్ అయిన జూన్ మొదటి వారం నుంచి అడ్మిషన్లు చేసుకునే వేసులబాటు విద్యాశాఖ కల్పిస్తే కార్పొట్ స్కూల్ యాజమాన్యం మాత్రం తల్లిదండ్రులకు వారు స్కూలు గొప్పలు చెబుతూ అడ్మిషన్లను సేకరించి పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం 9వ తరగతి

చదువుతున్న విద్యార్థులకు ముందుగానే పదవ తరగతి పుస్తకాలు విద్యార్థులకు అమ్మేసిన ప్రైవేట్ క్రిసెంట్ నారాయణ స్కూల్స్ వీరికి అమ్మడానికి ఎవరు అనుమతులు ఇచ్చారో విద్యాశాఖ అధికారులకు తెలపాలన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవోరాయదుర్గం నియోజవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మండలాల ఎంఈఓ లు అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు సేకరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని తక్షణమే అలాంటి వారికి నోటీసులు సర్వ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలియజేశారు. అడ్మిషన్లను విద్యాశాఖ అధికారులు నివారించకపోతే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ విష్ణు ఇర్ఫాన్ లోకేష్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా వేస్తున్న బోర్వెల్స్‌లో భాగంగా గురువారం పెనుకొండ నగర పంచాయతీ కోనాపురం గ్రామంలో మంత్రి సవితమ్మ సూచనల మేరకు బోర్ కి పూజ చేసి బోర్ వేయుట ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు త్రివేంద్ర కోనాపురం సాగునీటి సంఘం అధ్యక్షులు చలపతి, ప్రసాద్ సుబ్రహ్మణ్యం, మూర్తి ,హరి,గ్రామస్తులు పాల్గొన్నారు. బోర్‌లో సమృద్ధిగా నీరు పడడంతో కోనాపురం గ్రామ ప్రజలు మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలుపుతూ,గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న త్రాగునీటి సమస్య ను మంత్రి పరిష్కారం చేస్తున్నందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ఘటన భాదాకరం

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన : ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: తమ దాడులతో భారతదేశంలో సమైక్యతను దెబ్బ తీయాలన్న ఉగ్రవాదుల క్రూరమైన ఆలోచనలు ఇక్కడ చెల్లవని ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించదని వారు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. ఈ ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం చాలా బాధ కల్గించింది. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. కశ్మీర్‌లో ఇటీవల

రికార్డు స్థాయిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యం లో, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఆప్రాంతాన్ని అస్థిర పరిచే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అమాయక పౌరుల ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా సంఘ విద్రోహ శక్తులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఇలాంటి వాటిని ప్రధాని మంత్రి మోదీ , కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఉపేక్షించరన్నారు. ఉగ్రవాద శక్తులను కూకటి వేళ్లతో పెకిలించేందుకు భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందన్నారు. పహల్గామ్ ఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ తెలిపారు.

ఘనంగా సత్య సాయి ఆరాధన దినోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : భగవాన్ సత్యసాయి బాబా వారి ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరవకొండ పట్టణ ంలో స్వామి తమ అవతారాన్ని ప్రకటించిన దివ్య క్షేత్రంలో గురువారం ఉదయం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యం లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున ఓంకారము సుప్రభాత సేవ, భక్తులచే నగర సంకీర్తన, స్వామివారికి షోడశోపచార అష్టోత్తర పూజ నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 54 మంది రోగు లకు ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కుముద చేతుల మీదుగా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన అధికారులు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని బోయపేట ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు తగిన గదులు లేకపోవడంతో విద్యార్థుల సౌకర్యార్థం కొత్త గదిలో నిర్మించటానికి అలాగే కొత్త టాయిలెట్స్ నిర్మించడానికి పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బంది పడుతూ ఉంటే సిఎస్ఆర్ నిధులతో నిర్మించటానికి కియా అనుబంధ సంస్థ పారిశ్రామికవేత్తలు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ బృందం వారు నిర్మించబోయే గదులు టాయిలెట్స్ కాంపౌండ్ వాల్ తదితర వాటికి గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు శారదమ్మ, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గోరంట్ల :కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకాయ స్వామి దేవాలయంలో గోరంట్ల మండలంలోని టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నందు స్వామి వారిని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా బాలకృష్ణ చౌదరీ,నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పూలేరు మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, రెడ్డి చెరువు పల్లి మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప, గౌనివారిపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఉత్తమ్ రెడ్డిలు దర్శించుకున్నారు.

మొక్కలు నాటి ప్రకృతిని కాపాడండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రజలందరూ మొక్కలు నాటి వాటి సంరక్షణతో పాటు ప్రకృతిని కాపాడాలని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిఆర్టి వీధిలోగల 20వ వార్డు రాఘవేంద్ర స్వామి గుడి ముందర రోడ్డులో గతంలో అక్కడ చెత్త పాయింటు ఉండగా, ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులకు గురి కావడంతో, ప్రజల కోరిక మేరకు ఆ చెత్తను తొలగించి అక్కడ పలు మొక్కలను నాటించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలను నాటాలని, అలా నాటినప్పుడు ప్రకృతి సౌందర్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు కేశవ, డి ఈ వీరేష్, డిపి శివ, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాగరాజు సేవలు మరువలేని

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెద్ద ముష్టురు గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు మీసుగా నాగరాజు దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తిని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ర్యాలీలో వస్తుండగా గుండెపోటుతో మరణించిన మీసుగా నాగరాజు సంతాప సభను ఉరవకొండలో గురువారం నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. దళిత సంఘం నాయకులు పాల్తూరు ఆనందరాజు మోపిడి వన్నూరుస్వామి, కోనాపురం ఎర్రిస్వామి, మీసుగ గోపాల్, లత్తవరం చంద్రశేఖర్, చాబాల సర్పంచ్ జగదీష్, చిన్న ముష్టురు ఎర్రిస్వామి, పొట్టిపాడు రాజశేఖర్, పెద్దముష్టురు రామకృష్ణ, గంగమ్మ, రామాంజనేయులు, రాజేష్, లాల్ ప్రసాద్, మధుబాబు, సుభాష్, ఎల్లన్న,మరెన్న, అమిద్యాల నారాయణస్వామి, కౌకుంట్ల ధనుంజయ,పురుషోత్తం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలో నీటి కొరత లేకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ గిరకరమాదేవి ,సర్పంచులు ,ఎంపీటీసీలు మండల అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున మండలంలో ఎటువంటి సమస్యలు ఉండకూడదని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. తదుపరి పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను కూడా వారు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించి పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకల యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. అదేవిధంగా గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పంచాయతీలు అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామ ప్రజలందరూ కూడా గ్రామపంచాయతీకి సహాయ సహకారాలు అందించినప్పుడే అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. తదుపరి మండల పరిధిలోని పలు పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులను ఎంపీడీవో తో పాటు ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు మండల అధికారులు ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ పట్టణంలో గుడ్ మార్నింగ్ విత్ పబ్లిక్

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని టిడిపి ,ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రి సవితమ్మ సూచనల మేరకు గురువారం పెనుకొండ పట్టణంలో 18వ వార్డ్ లో గుడ్ మార్నింగ్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో పాల్గొని డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాల సమస్యలు, స్ట్రీట్ లైట్లు, సిమెంట్ రోడ్లు, ఇతర సమస్యల్ని అక్కడి ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో సమస్యలు ఎక్కడికెళ్లినా తిష్ట వేసాయని, అయితే మంత్రి సవితమ్మ చొరవతో విడతలు వారిగా అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి, ఎన్డీఏ కూటమి నాయకులు పేర్కొన్నారు.ఆల్విన్ కాలనీలో చాలా చోట్ల సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణంలోని టిడిపి నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు రామలింగ, రఘువీర చౌదరి, త్రివేంద్ర, పాలడుగు చంద్ర, సాయి ప్రసాద్, నారాయణ నాయక్, రామాంజనేయులు, బోయ రాము,

బోయ నంజుండ, ప్రభంజన కుమార్, స్టుడియో సూరి, ఖన్నా, వలీఫీర, అస్లాం, షమూన్, నజీర, బండా నూర్,సోము, గోపి ,రాము, రాజు, అబ్దుల్, ఈ రాము, రవి, బిజెపి నాయకులు రామాంజనేయులు, రాజేంద్ర ప్రసాద్, వడ్డి లక్ష్మి, నారాయణ, టిడిపి/ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

రైతులు పొలాల్లో మట్టి పరీక్ష చేయించుకొని అధిక దిగుబడి సాధించాలి

విశాలాంధ్ర-రొళ్ల: రైతులు ప్రతి ఒక్కరూ తమ పొలాల్లో మట్టి పరీక్ష చేయించుకొని తగిన సూచన సలహాలు తీసుకోవాలని కంపెనీ సీఈఓ ఎం.డి నరసింహమూర్తి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో మాల్య వైద్యుత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో డైరెక్టర్ నారాయణప్ప అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు జరిగిందని. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఈఓ డి.ఎం నరసింహమూర్తి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైనందువలన రైతులు ప్రతి ఒక్కరు వారి పొలాలలో మట్టి పరీక్ష చేపించుకుని తగిన సూచనలు సలహాలు తీసుకొని మంచి నాణ్యమైన దిగుబడిన

తీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాళ్లు ఎవరిది ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ యొక్క విధివిధానాలు తెలియజేయడం జరిగింది. ఈ కంపెనీ కేంద్ర ప్రభుత్వం గౌరవ నరేంద్ర మోడీ 10,000 ఎఫ్ఈఓ భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ కంపెనీలో మెంబర్షిప్ కలిగి ఈ కంపెనీ నందు తగిన లాభాలను రైతులకు అందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగభూషణం,వి.నాగరాజు అగ్రహారం రాజు తిమ్మరాజు,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకు మన్యసూక్త హోమం

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తికి తిరుమంజన స్వప్నన, మన్యుసూక్త హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.వాణి, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

ఏటీఎం సెంటర్‌ను ప్రారంభించిన గూండా నారాయణస్వామి

విశాలాంధ్ర-యాడికి: నంద్యాల జిల్లా కేంద్రంలో గురువారం యాడికి మండల కేంద్రానికి చెందిన పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి నూతన ఏటీఎం సెంటర్ ను ప్రారంభించారు.నంద్యాల జిల్లా కేంద్రంలోని ఐ.డి ఎఫ్.సి ఫస్ట్ బ్యాంకు బ్రాంచ్ నూతన ప్రారంభోత్సవానికి ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంకు స్టేట్ హెడ్ శ్రీనివాసులు ప్రత్యేక ఆహ్వానం మేరకు పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి హాజరై ఆయన చేతులు మీదుగా ఏ.టీ.ఎం సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కే మురళి చంద్రమౌళి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమించుకున్న ప్రభుత్వ పాఠశాలను ఖాళీ చేయించిన అధికారులు

విశాలాంధ్ర-ఉరవకొండ: విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో పాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గ్రామంలోని కొంతమంది వ్యక్తులు స్వాధీనం చేసుకుని పశువులు పాకగా మార్చుకున్నారు. అదే గ్రామంలో కొంతమంది ఫిర్యాదు మేరకు గురువారం పోలీస్, రెవిన్యూ అధికారుల గ్రామానికి వెళ్లి ఆక్రమించుకున్న ప్రభుత్వం పాఠశాలను కాళీ చేయించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొన్నది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పాత ప్రాథమిక పాఠశాలకు మరమ్మతులు చేసి ఉపయోగం లోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రెవెన్యూ అధికారులు ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.